ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



అమీన్‌పూర్
## కూల్చివేతలు
### హైడ్రా కమిషనర్‌కు నోటీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): అమీన్‌పూర్ చెరువుకు సంబంధించిన కేసు విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ సోమవారం విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ఇటీవల ఓ భవనాన్ని హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పినా పట్టించుకోకుండా కూల్చేశారని బాధితుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ వివరణ ఇవ్వాలని సూచించిన హైకోర్టు.. నేరుగా లేదా ఆన్‌లైన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

సంపుటి: 2 | సంచిక: 170 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 28 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన



## సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు
## పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం
## ఏళ్లుగా ఇక్కడే స్థలాలు కొనుక్కుని ఉంటున్నామని వెల్లడి
## రజాపందర నగర్ వద్ద రోడ్డెక్కి ధర్నాకు
## దిగడంతో ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): గ్రేటర్ హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతోపాటు పరివాహక ప్రాంతంలో కట్టుకున్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో మహానగరంలో ఎక్కడ చూసినా మూసీ ప్రక్షాళన అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఏళ్ల తరబడి నివాసముంటున్న తమను నివాసాల నుంచి వెళ్లగొడుతుండడంతో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్,మూసీ రివర్ బెడ్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చైతన్యపురి వినాయక్‌లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు. మా ఇండ్లు కూల్చొద్దు.మాకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ ఉన్నాయి. కరెంట్, వాటర్ సప్లయ్ ఉన్నాయి.ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ అధికారులను స్థానికులు, కార్పొరేటర్లు నిలదీశారు. ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు రాజేంద్రనగర్ తహసీల్దార్ సిబ్బందిని, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను సర్వే వద్దు వెళ్లి పోండంటూ మహిళలు అడ్డుకున్నారు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ రోడ్డుకు అడ్డంగా కూర్చుని డిఫెన్స్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు నినాదాలు చేశారు.మూసీనది లోపల, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మొదటి విడతలో నదీ గర్భంలోపల కట్టుకున్న ఇళ్లు, నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ, మూసీ అధికారులు ముందుకుసాగుతున్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లోని ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్,

..మిగతా 2లో



# విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్
### ఇకపై ఫ్రీగా చూసెయ్యొచ్చు
### సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా పర్యాటక, చారిత్రక కట్టడాలను సందర్శించవచ్చు. ఈ మేరకు ప్రభుత్వం 'తెలంగాణ దర్శిని' జీవోను విడుదల చేసింది. తెలంగాణ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇకపై ఉచితంగా పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించవచ్చు. ఈ మేరకు 'తెలంగాణ దర్శిని'కి సంబంధించిన జీవోను సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించినట్లు చెప్పారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని సీఎం కోరారు. రాష్ట్రంలో సంక్షేమం సహా పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. మూసీ పరీవాహకంలోని చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నామని.. మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని సీఎం స్పష్టం చేశారు.

**'ఉస్మానియాను గోషామహల్‌కు తరలిస్తాం'**

ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ తరలించి ప్రస్తుత భవనాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే నగరంలో చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. 'పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తాం. త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం శాసన మండలి కొనసాగుతున్న జూబ్లీహాల్ పరిరక్షించాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ హాల్‌ను సీఐఐ దత్తత తీసుకుని పరిరక్షించాలి. హైకోర్టు భవనం, సిటీ కాలేజ్ భవనం, పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోంది.' అని సీఎం పేర్కొన్నారు.

# సీఎం సహాయనిధికి రిలయన్స్ 20కోట్ల విరాళం
### సీఎం రేవంత్‌ను కలిసి అందచేసిన కంపెనీ ప్రతినిధులు



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందుతున్నాయి. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని అందజేసింది. రూ.20 కోట్ల చెక్కును సీఎంఆర్‌ఎఫ్‌కు అందజేశారు. శుక్రవారం ఉదయం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఎం ఎస్ ప్రసాద్, బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రిలయన్స్ గ్రూప్ మెంటార్ పి వి ఎల్ మాధవరావులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద సంభవించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పూర్తిగా నీట మునిగింది. అనేక మంది ఇళ్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి, బాలకృష్ణ, ఎన్టీఆర్, మహేశ్ బాబు, సాయిధరమ్‌తేజ్, విశ్వక్‌సేన్ సహా పలువురు విరాళాలు అందించారు.



# నేడు నగరానికి రాష్ట్రపతి
### ముర్ము రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒకరోజు పర్యటనకు శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఇక్కడ నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. దీంతో ఆమె పర్యటన సందర్భంగా పలుచోట్ల ఆంక్షలు విధించారు.బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట,

..మిగతా 2లో

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి
### అన్ని హామీలను ఎగవేస్తున్న సీఎం.. సిద్దిపేట రైతు ధర్నాలో హరీష్ రావు



సిద్ధిపేట, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు. దసరా లోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చిండు. కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఏదో మీటింగ్‌లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను ఆమె అడిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది? కరోనా లేదు అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడం లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఉండగా నాట్లు పడే వరకు రైతుల ఫోన్లలో టింగు టింగ్ అని రైతుబంధు పడేది. ఇప్పుడు నాట్లు అయి, కలుపై, పంటకు మందు కొట్టుడు కూడా అయిపోయింది. పంట కోతకు ఉన్నా, దసరా పండుగ దగ్గరకు వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు. మాటలు మాత్రం కోటలు దాటుతాయి. అన్ని వంకర మాటలే కానీ రైతులకు మాత్రం రైతుబంధు వేస్తలేదు రేవంత్ రెడ్డి. రైతుబంధుకు కేసీఆర్ ఉండంగా ఎకరానికి రూ.4,000 ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ.5,000 ఇస్తానని ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ. 8,000 చేస్తా అన్నాడు గెలిస్తే చేస్తుండే. కాంగ్రెస్ గెలిచి రూ. 7,500 రైతుబంధు ఇస్తా అన్నారు. పోయిన యాసంగికి రూ. 5,000 ఇచ్చింద్రు. ఈ పంటకు మొత్తానికి ఎగబెట్టారని హరీశ్‌రావు

..మిగతా 2లో



మంత్రి పొంగులేటి నివాసాలపై
# ఇడి దాడులు
### పలుచోట్ల ఏక కాలంలో దాడులు
### ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలతో సోదాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. హిమాయత్ సాగర్‌లో గల ఫామ్ హౌస్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూతురు, బంధువుల ఇళ్లలో రైడ్స్ కొనసాగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇన్ ఫ్రా కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కంపెనీ ఎండీ, డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో 15 బృందాలు తనిఖీలు చేపట్టింది. ఖమ్మంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇంటిలో రైడ్స్ కొనసాగుతున్నాయి. ఢిల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసింది. నారాయణ పేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును

..మిగతా 2లో

# ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, డ్రైవర్లపై దాడికి నిరసనగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు..


జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు..



గద్వాల టౌన్ ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గద్వాల: సమాజానికి చదువు సంస్కారం నేర్పి భావిభారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయుల మీద జరిగే దాడులను ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రం భీంనగర్ లోగల అక్షర స్కూల్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగింది. తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ మరియు డ్రైవర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వీర పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రయివేట్ స్కూల్స్ బంద్ పాటించి ఉపాధ్యాయులు, డ్రైవర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను, డ్రైవర్లను గౌరవించాలని, మాకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వీర మాట్లాడుతూ ఏ తప్పు లేకపోయిన గద్వాలలోని అక్షర స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయులు మరియు డ్రైవర్ ల పై దాడిని ఖండించారు. టీచర్స్, డ్రైవర్స్ మీద దాడులను ప్రభుత్వం దృష్టి పెట్టి ఉపాధ్యాయులకు, మరియు డ్రైవర్లకు రక్షణ కల్పించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీర, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు,ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, డ్రైవర్ల పై దాడికి నిరసనగా ర్యాలీ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం)సమాజానికి చదువు సంస్కారం నేర్పి భావిభారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయుల మీద జరిగే దాడులను ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రం భీంనగర్ లోగల అక్షర స్కూల్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగింది. తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ మరియు డ్రైవర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వీర పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రయివేట్ స్కూల్స్ బంద్ పాటించి ఉపాధ్యాయులు, డ్రైవర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను, డ్రైవర్లను గౌరవించాలని, మాకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వీర మాట్లాడుతూ ఏ తప్పు లేకపోయిన గద్వాలలోని అక్షర స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయులు , డ్రైవర్ ల పై దాడిని ఖండించారు. టీచర్స్, డ్రైవర్స్ మీద దాడులను ప్రభుత్వం దృష్టి పెట్టి ఉపాధ్యాయులకు, డ్రైవర్లకు రక్షణ కల్పించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీర, అక్షర స్కూల్ ప్రిన్సిపల్ రత్నం, ఉపాధ్యాయులు నాగరాజు, కవిత, సుకన్య,కవిత, తదితరులు పాల్గొన్నారు.



అగ్నిమాపక వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# రాజేంద్రనగర్ ఫైర్‌స్టేషన్‌కు అదనంగా రెండు ఫైర్ వాహనాలు

బుద్వేల్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ లోని రెండు నూతన అగ్నిమాపక వాహనాలను శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మురలి మనోహర్ రెడ్డి లు ప్రారంబిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే స్పందించి వాటి నివారణకు ఫైర్ స్టేషన్ అధికారులు కృషి చేయాలన్నారు. రంగా రెడ్డి జిల్లాకు 4 నూతన వాహనాలను కేటాయించగా అందులో 2 వాహనాలను రాజేంద్రనగర్ కు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ డీజీ ఫైర్ అధికారి కు మురళీ మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు... ఈ వాహనాల సహాయం తో మరెన్నో ప్రమాదాల నుంచి ప్రజలను కాపడ గలుగాతమని అయన ప్రభుత్వానికి క్రిజ్ఞతలు అన్నారు.. కార్యక్రమం లో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ అధికారి శ్రీనివాస్, స్టేషన్ ఫైర్ అధికారులు చంద్ర నాయక్ , మహేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# భర్త వేధింపులకు తాళలేక ఓ గృహిణి ఆత్మహత్య

బుద్వేల్, సెప్టెంబర్27(ప్రభాత ఉదయం): భర్త , అత్తమామల వేధింపులకు ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. తాను నివసిస్తున్న ఇంట్లో ఓ గదిలో ఫ్యాన్ కు చున్నితో ఉరి వేసుకుంది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి...... మధుబన్ కాలనీ కి చెందిన పూజా బాటి (31) ముకేశ్ బాటి (32) లు భార్యాభర్తలు. ముఖేష్ బాటి బేగంబజార్ లో డ్రై ఫ్రూట్స్ వ్యాపారం చేస్తాడు. వీరికి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు సంతానం. పూజాబాటిని భర్త ముఖేష్ బాటి తరచూ వేధించేవాడు. అత్తమామలు కూడా ఆమెను కొడుకుకు మద్దతు తెలుపుతూ వేదించేవారు. దీంతో మానసికంగా కృంగిపోయిన ఆమె పలు మార్లు కుటుంబ సభ్యులకు తెలిపి పెద్ద సమక్షంలో మాట్లాడించినా, ఫలితం కనిపించలేదు . మనస్థాపాన్ని గురైన పూజా బాటి గురువారం రాత్రి తానున్న గదిలో ఫ్యాన్ కు చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది . పూజ పాటి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైలార్ దేవుపల్లి పోలీసులు ముఖేష్ బాటి అతని తండ్రి బాలకిషన్ బాటి, తల్లి చంపా బాటి లపై కేసు నమోదు చేశారు.


ఆత్మహత్య చేసుకున్న పూజ బాటి



# డిసిసిబి డైరెక్టర్‌గా నియమితులైన మోహన్ రావును సన్మానించిన దవణాకర్ గౌడ్

శంషాబాద్, సెప్టెంబర్ 27( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ మంచిర్ల మోహన్ రావు హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ( డిసిసిబి )డైరెక్టర్ గా నియమితులు కావడంతో ఆయనను పలువురు అభినందించారు. చిన్న గోల్కొండ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యాలయ అధికారులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కేసులో నుండి జూపల్లి జగపతిరావు పేరు తొలగించాలి

## డీసీపీ రాజేష్ ని కలిసి విన్నవించిన ముచ్చింతల గ్రామస్తులు



శంషాబాద్, సేప్టెంబర్ 27( ప్రభాత ఉదయం ) ముచ్చింతల గ్రామం అభివృద్ధి పథంలో నడవడానికి అండగా నిలిచిన వ్యాపారవేత్త జూపల్లి జగపతి రావు కు సంబంధం లేని కేసులో ఆయన పేరును ఇరికించడం సమంజసం కాదని వెంటనే విచారణ జరిపి ఆయన పేరును కేసులో నుండి తొలగించాలని ముచ్చింతల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు శంషాబాద్ డిసిపి రాజేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య. వడ్డే సుజాత. మాజీ ఎంపీటీసీలు. వడ్డే కిషన్ నాయక్. వడ్డే చంద్రయ్య. మాజీ ఉపసర్పంచ్ గండు రాజు. దిద్యాల యాదగిరి తదితరులు శుక్రవారం శంషాబాద్ డిసిపి రాజేష్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ముచ్చింతల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత కక్షల కారణంగా జరిగిన గొడవ తో ఎలాంటి సంబంధం లేని జూపల్లి జగపతిరావు పేరు వివాదంలోకి లాగి అతనిపై కేసు నమోదు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. జూపల్లి సోదరులు తమ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి సొంత డబ్బులు వెచ్చించి గ్రామాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని అలాంటి వారిని అనవసరంగా వివాదంలోకి లాగడం సరైన విధానం కాదని వారు తెలిపారు. గ్రామానికి చెందిన జెడి రమేష్ కాగా గ్రామంలోని ఇద్దరు వ్యక్తులకు మధ్య ఉన్న వ్యక్తిగత గొడవలతో మూడు రోజుల క్రితం వివాదం చెలరేగగా అనవసరంగా జగపతిరావు పేరు చేర్చడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసులు నిశితంగా విచారణ జరిపి గొడవకు కారణమైన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కేసులు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను కేసులో నుండి తొలగించాలని డీసీపీ రాజేష్ ను కోరారు. ఈ సంఘటనపై విచారణ జరిపి తగిన న్యాయం జరిగేలా చూస్తామని డిసిపి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ పిజి కాలేజీ అధ్యాపకులు

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కోసం ముందుకు సాగాలి

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం)గద్వాల మండల పరిధిలోమి నది అగ్రహారం ప్రభుత్వ పీజీ సెంటర్ లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ విమోచనోద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలతో పాటు పలు సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఉద్యమాలు చేసి తన యావదాస్తిని సమాజానికి అర్పించారన్నారు. రాజకీయ పదవులను తృణప్రాయంగా త్యజించిన త్యాగ ధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఇలాంటి మహనీయుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నేటి విద్యార్థులు ప్రయాణిస్తూ భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, డాక్టర్ మహేందర్, మహమ్మద్ రఫీ, లక్ష్మయ్య , విద్యార్థి విద్యార్థినీలు, అధ్యాపకేతరులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నగరానికి రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి...

హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో లాజా, టివోలి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు.మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం 28న నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ ఛాన్సలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు విచ్చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవరావ్ మీడియాకు వెల్లడించారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

మండిపడ్డారు. ల్గ÷తులను అప్పుల పాలు చేస్తున్నడు రేవంత్ రెడ్డి. పంట పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడింది. అబద్దాలు చెప్పి కుంటి సాకులు చెప్పి ఇప్పటిదాకా రైతులకు రైతుబంధు పైసలు ఇవ్వలేదు. రాష్ట్రంలో రైతులను ఆగం చేయడం కాదా? కేసీఆర్ ఒక్కసారి కాదు 11 సార్లు రైతుబంధు ఇచ్చిండు. ఊరు ఊరుకి కొనుగోలు కేంద్రాలు పెట్టి టైమ్‌కు వడ్లు కొనుడు అయినా, వడ్లను కొన్న పైసలు కూడా మూడు రోజులనే రైతులకు అందించిండు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయింది అంటున్నాడు. వచ్చి రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ చూడు రేవంత్ రెడ్డి. కాళేశ్వరం కూలిపోతే నీళ్లు ఎట్లా వచ్చినాయో చూడు మరి. రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెలవదు. కాళేశ్వరంలో 100 భాగాలు ఉంటాయి. ఒక్క భాగంలో 160 పిల్లర్లలో రెండు పిల్లర్లకి చిన్న పగుళ్లు వచ్చినాయి దానికి కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని అబద్ధ ప్రచారం చేస్తున్నాడు. ఎన్నడైనా ఏదైనా కట్టిన ముఖం అయితే రేవంత్ రెడ్డికి తెలిసేది. కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు, 19 పంప్ హౌస్‌లు, 18 రిజర్వాయర్లు, సొరంగాలు, కాలువలు, పైపులైన్లు. ఇండ్ల రెండు పిల్లర్లకు మాత్రమే పగుళ్లు వచ్చాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటి నివాసాలపై ఇడీ దాడులు

మొదటి పేజీ తరువాయి...

రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్న వయస్సులోనే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చానీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.



# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన

మొదటి పేజీ తరువాయి...

చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ-ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు బైరాగిగూడ, హైదర్షాకోట్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేశారు. అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వేకు పోలీస్ బందోబస్తును కూడా కల్పించారు.



# డిప్యూటీ సిఎం భట్టి ఇంట్లో చోరీ

## నగదు, బంగారంతో పరార్.. బెంగాల్లో పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం): తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ప్రభుత్వంలో టాప్ 2 ప్లేస్‌లో ఉన్న భట్టి ఇంట్లోనే దొంగలు పడటం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు బీహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బంజారాహిల్స్ పోలీసులు బెంగాల్‌కు వెళ్లారు. ఇటీవల టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఇంట్లోనూ చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే వ్యక్తే ఈ చోరీకి పాల్పడ్డాడు. ఏకంగా రూ.10 లక్షలు ఎత్తుకెళ్లాడు. మోహన్ బాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ దొంగను పట్టుకున్నారు. తిరుపతిలో నిందితుడిని గుర్తించిన పోలీసులు.. అతను దోచుకున్న సొమ్మును రికవరీ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరగడం సంచలనంగా మారింది. నమ్మి తీసుకొచ్చి.. ఇంట్లో పని కల్పించి.. ఆశ్రయమిస్తే కొందరు కేటుగాళ్లు ఇలా విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నారు. అన్నం పెట్టిన ఇంటికే కన్నం పెడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖుల ఇళ్లలోనే ఇలా జరిగితే.. సామాన్యుల ఇళ్ల పరిస్థితి ఏంటోనని ఆందోళన చెందుతున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకోవాలంటేనే జంకుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. పని పేరుతో ఇళ్లలో చేరిపోయి.. దోపిడీలకు పాల్పడిన ఘటనలు నగరంలో చాలా వెలుగుచూశాయి.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



భావనరుషి కాలనీ లో గల పద్మశాలి ట్రస్ట్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ అగ్రికల్చర్ డాక్టర్ జయశ్రీ

బుద్వేల్, సెప్టెంబర్27(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ భావన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి నిర్వహించారు. పద్మశాలి ప్రతినిధులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్వ సత్యనారాయణ, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కాశీగారి యాదగిరి మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ విమోచన కోసం, సహకార వ్యవస్థ బలోపేతానికి ఆయన కృషి చేశారన్నారు. రజాకార్ల కు వ్యతిరేకంగా తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. పేద ప్రజలకు అనేక సేవలందించి, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ జీవితాశయాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐక్యమత్యంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పి. సూర్యనారాయణ, ఉస్కెమూరి విజయకుమార్, సామల యాదగిరి, దొంత రాజు, కొంపల్లి జగదీష్, మునగపటి నర్సింహ్, యంజాల మహేష్ ఏర్వ కుమారస్వామి లు పాల్గొన్నారు.

**వ్యవసాయ విశ్వవిద్యాలయం లో...**

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని వర్సిటీ పరిపాలనా భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జయశ్రీ పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఆయన పోరాటాన్ని మననం చేసుకున్నారు. విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది కూడా కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు.




శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆడిషనల్ డైరెక్టర్ శ్రీ శంకర్ నాయక్ రాథోడ్, రాష్ట్ర మత్స్య శాఖ

## తెలంగాణ రాష్ట్రంలో మిశ్రమ చేపల పెంపకంపై శిక్షణ కార్యక్రమం

రాజేంద్రనగర్/బుద్వేల్, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం) ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన లో భాగంగా నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ ఆర్థిక సౌకర్యంతో తెలంగాణ మత్స్యశాఖ సమన్వయంతో భారత ప్రభుత్వం సంస్థ సహకార నిర్వహణ సంస్థ (ICM) ఆవరణలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్, డైరెక్టర్ మాట్లాడుతూ ... కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్ర మత్స్యశాఖ అడిషనల్ డైరెక్టర్‌శంకర్ నాయక్ మాట్లాడుతూ ...సహకార సంఘ సభ్యులకు పూర్తి సబ్సిడీతో సీడ్ ని సరఫరా చేస్తున్నట్లు, 40 శాతం సబ్సిడీ తో రవాణా చేసుకోవడానికి వాహనాలు సమాకురుస్తున్నట్లు,రాష్ట్రంలో 24 వేల చెరువులు 82 రిజర్వాయర్లు ఉపయోగించుకోవడం ద్వారా మత్స్య సహకార సంఘములు పనిచేస్తున్నాయని అన్నారు.రాష్ట్రము లో ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం లో కృషి చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ ని, డైరెక్టర్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ శిక్షణ కార్యక్రమంలో మిశ్రమ చేపల పెంపకం లో ఉన్న మెలకువలు చెరువుల నిర్వహణ క్షేత్ర సందర్శన వంటి అంశాలకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 10:30 గంటల నుండి 11 గంటల వరకు లక్ష్మిగూడ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**గగన్ పహాడ్ లో...**

ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పద్మశాలిపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12 నుండి 12:30 గంటల వరకు పద్మశాలి పురం, మధుబన్ కాలనీ, ఏపీ సి ఓ కాలనీ, సాయి కాలనీ, టీఎన్జీవోస్ కాలనీ ఇళ్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మధురానగర్, శంషాబాద్, కోత్వాలు కూడా విద్యుత్తు శ్రీధర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 12 గంటల వరకు మధురానగర్, శ్రీనివాస కాలనీ, ఆదర్శనగర్, శంషాబాద్, హుడా కాలనీ, నక్షత్ర విల్లాస్, సిద్ధాంతి, ఆర్.బి.నగర్, కొత్వాల్ గూడ లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా తెలిపారు.

**శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు డ్రీమ్ వ్యాలీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన టీజర్ ఫంక్షన్ హాల్, ఆరంఘర్, చింతల్ మెట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 11 గంటల నుండి 11:30 వరకు వాడే ఈ సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్, భాషిత్ బాబా విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు భాష బాబా నగర్, అక్బర్ హిల్స్, చింతల్ మెట్, ఇక్బాల్ ఫంక్షన్ హాల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ్ చారి తెలిపారు

**హిమాయత్ సాగర్ సెక్షన్ లో...**

హిమా యత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని స్నేహిత సబ్‌స్టేషన్ పరిధిలో పి అండ్ పి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్ ప్రాంతాలలో 11:30 నుండి 12 గంటల వరకు గంధం గూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశస్త నగర్, తిరుమల గార్డెన్, రాధా రియాల్టర్స్ ఫేస్–2 , పావని హార్మోని విల్లాస్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, భాగ్యనగర్ కాలనీ, రాధా నగర్ ఫేస్ –1, హీర కాలనీ, ఇంద్రారెడ్డి కాలనీ, మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో హిమగిరి కాలనీ, గంధం గూడ, హైదర్ షాకోట్, సన్ సిటీ ప్రధాన రహదారి, సబర్గ వెస్ట్ అండ్ కాలనీ ప్రాంతాలలో వివిధ నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**మైలార్ దేవుపల్లి సెక్షన్ లో...**

మైలర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో వినాయక్ నగర్, అలీ నగర్, అహమ్మద్ నగర్, ప్యా లేస్ వ్యూ కాలనీ, కింగ్స్ ఎవెన్యూ ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**ఇబ్రహీంబాగ్ విద్యుత్ సెక్షన్ లో ..**

ఇబ్రహీం బాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని అల్కాపూర్ న్యూ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 14 నుండి 22 వరకు, తుల్జారా ం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 22 నుండి 30 వరకు, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డాలర్ హిల్స్ తిరుమల హిల్స్ బ యూత్ కాలనీ ఈజీ కాలనీ అల్కాపూర్ రోడ్డు నెంబర్ 1,2, జై భవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం నాలుగున్నర వరకు ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు నుండి మై హోమ్ అవతార్ వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంగీత

## అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

**కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం) అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ సిరిమల్లె నగర్ కాలనీలో బాపుగాట్ బ్రిడ్జికి వెళ్లే రోడ్డు 9. 50 తొమ్మిది లక్షల యాభై వేల రూపాయల పనులను అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ ప్రారంభించారు. కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో రోడ్లు అధ్వానంగా గుంతల మయంగా మారడం వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జిహెచ్ఎంసి సంబంధిత అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ పనులు నాణ్యత ఆలోచించకుండా అధికారులు పర్యవేక్షణ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీటుకూరి సిద్దేశ్వర్ ,ఎల్ వెంకటేష్ ,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్లమెంటులో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వరరెడ్డి**



ఫర్జానా హాక్‌ను సన్మానిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

బుద్వేల్, సెప్టెంబర్27(ప్రభాత ఉదయం): సమాజంలో మహిళలు స్వశక్తితో ఎదగడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సాయం చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ లోని అత్తాపూర్ లో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారత కార్యక్రమంలో ఇన్వెస్టర్, లీడర్ షిప్ డెవలప్మెంట్ ట్రైనర్ ఫర్జానా హక్ పాల్గొన్నారు. ఆమెను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహిళలు స్వతంత్రంగా తమ కాళ్ళ మీద తాము జీవించాలని కోరారు. ఉద్యోగం, వ్యాపారం తో పాటు తమకు అందిపుచ్చుకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు తొనకక, బెనకక నిర్దేశించుకున్న లక్ష్యాల వైపు పయనించాలన్నారు. స్థిరపడిన మహిళలు తోటి మహిళలకు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతి కోసం మోడీ ప్రభుత్వం దేశంలో పలు ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. మహిళలు అన్ని రంగాలతో పాటు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో అమలు అయినప్పుడే మహిళలు మరింత రాణిస్తారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎం. సంగీత, తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా నాయకులు ఎన్. మల్లారెడ్డి, మేకల వనిత దామోదర్ రెడ్డి , అన్నపురెడ్డి స్వర్ణలత భీమార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మూసీ నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ అత్తాపూర్ లక్ష్మినగర్ కాలనీ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాలనీ వాసులు

## మూసీ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**కొవ్వొత్తుల ప్రదర్శన చేసిన అత్తాపూర్ లక్ష్మినగర్ కాలనీ వాసులు**

బుద్వేల్, సెప్టెంబర్27(ప్రభాత ఉదయం): ప్రభుత్వం మూసీ నిర్వాసితులకు న్యాయం చేయాలని అత్తాపూర్ లక్ష్మి నగర్ కాలనీవాసులు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. హైడ్రా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎన్నో సంవత్సరాల క్రింద నిర్మించుకున్న భవనాలకు బఫర్ జోన్ అంటు మార్క్ వేయడమేమిటని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని కోరారు ఈ ప్రదర్శనలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీ శంకర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా నాయకులు ఎం. కొమురయ్య, ఎన్. మల్లారెడ్డి సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్, లక్ష్మీ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.





ర్యాలీలో పాల్గొన్న నాయకులు

అపార్ట్‌మెంట్‌కు మార్క్ వేసిన అధికారులు

## ఐఐఆర్ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ అరవింద్ కుమార్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు

బుద్వేల్, సెప్టెంబర్27(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) కు చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ జూకంటి అరవింద్ కుమార్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. అమెరికాలోని స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం ఇటీవల జరిపిన అధ్యయనంలో ప్రపంచవ్యాప్తంగా ప్లాంట్ బయాలజీ, బాటనీ లో గొప్పగా చెప్పుకునే మొదటి రెండు శాతం పరిశోధకులలో డాక్టర్ జూకంటి అరవింద్ కుమార్ స్థానం పొందారు. డాక్టర్ అరవింద్ కుమార్ 2023 –24 లో, 2024 లో కూడా ఈ జాబితాలో చేర్చబడ్డారు . దీంతో రాజేంద్రనగర్ లోని ఐఐఆర్ ఆర్ లో హర్షాతి రేఖలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంఘటన జాతీయ వరి పరిశోధన సంస్థలో పనిచేస్తున్న శాస్త్రవేత్తల నైపుణ్యాన్ని బయలుపరిచేదిగా ఉంది. స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం యొక్క జాన్ పిఏ అయోనిడీస్ నేతృత్వంలో ఈ అధ్యయనం చేశారు . అనులేఖనాలు, హెచ్ ఇండెక్స్, సహ రచయిత, మిశ్రమ స్కోర్ ( సి స్కోర్) వంటి ప్రామాణిక మెట్రిక్ల ఆధారంగా ప్రపంచంలోని అత్యధికంగా ఉదాహరించబడిన రెండు శాతం మంది పరిశోధకుల ర్యాంకింగ్ లను సేకరించి ఈ ర్యాంకింగ్ ఇచ్చింది. తాజా అప్డేట్ లో ప్రపంచవ్యాప్తంగా 22 శాస్త్రీయ రంగాలకు చెందిన రెండు లక్షల పదిహేడు వేల మంది పరిశోధకులకు ఈ గుర్తింపు లభించింది.

**సంతోషంగా ఉంది : డాక్టర్ అరవింద్ కుమార్**

తన పరిశోధనలను ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది చూసి వాటి ద్వారా అనేక విషయాలను తెలుసుకున్నట్లు అమెరికాలోని స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం జరిపిన అధ్యాయంలో వెల్లడి కావడం సంతోషంగా ఉందని ఐఐఆర్ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ అరవింద్ కుమార్ అన్నారు. భవిష్యత్తులో మరింత మందికి ఉపయోగపడేలా తన శాస్త్ర పరిశోధనలు అందుబాటులో ఉంచుతానన్నారు





డాక్టర్ అరవింద్ కుమార్

రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధన సంస్థ

# జిల్లాలో అదనంగా ఇద్దరు సీఐలను కేటాయించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం)జిల్లాలో ముఖ్యమైన పట్టణాలలో అదనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ లను నియమించాలని బీజేపీ నాయకులు కోరారు. శుక్రవారం బీజేపీ నాయకులు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో నూతన సీఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ ...జిల్లా కేంద్రం గద్వాల తో పాటు అయిజ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల, అయిజ పట్టణాలలో రాజకీయ కార్యక్రమాలకు ప్రాధాన్యత పెరగడంతో... నేతల బందోబస్తులకే పోలీసులు అధిక సమయం కేటాయించాల్సి వస్తోందన్నారు. అంతే కాకుండా ముట్టడిలు, ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా చూడటం పోలీసుల విధుల్లో నిత్యం ఉంటుందని దీంతో పని ఒత్తిడితో సతమతమయ్యే పోలీసులకు అదనపు పనిభారమై, మరిన్ని ఇబ్బందులను తెచ్చిపెడుతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అయిజ పట్టణానికి అర్బన్ పోలీస్ స్టేషన్ మరియు అయిజ పట్టణ కేంద్రంగా సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, గద్వాల్ పట్టణంలో ఎస్ హెచ్ ఓ అధికారాలను ఎస్సై స్థాయి నుండి సీఐ స్థాయికి పెంచాలని(అప్ గ్రేడ్ చేయాలని) రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్కబోటీ , కంటెస్టెడ్ ఎమ్మెల్యే బలిగెర శివారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కృష్ణ వేణి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, కౌన్సిలర్ రజక జయశ్రీ , రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, రాష్ట్రం బీజేవైఎం కార్యవర్గ సభ్యులు ఢిల్లీవాలా క్రిష్ణ, జిల్లా మీడియా ఇన్చార్జి తెలుగు కేశవ్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు అదనంగా సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు




# ప్రగతి ఐటిఐ కాలేజీలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కేంద్రం లోని ప్రగతి ఐటిఐ కాలేజీలో "జే.ఎస్. రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సతీష్ రాజు విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రత అంటే వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించడం, కాలకృత్యాల తర్వాత , భోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ప్రతిరోజు స్నానం చేయడం, ఉతికిన బట్టలు ధరించడం , కళాశాలలో విద్యార్థులు కాగితాలు, ఇతర చెత్త చెదారం తరగతి గదులలో వేయకుండా డస్ట్ బిన్ లను ఉపయోగించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత అంటే కాలనీలలో సందులు, కాలనీ చివరల, మూలలు, మోరీలు, మురుగు కాలువలలో, ఇతర ప్రజలు సంచరించే ప్రాంతంలో చెత్త వేయరాదని నిర్దేశించిన ప్రాంతంలోనే లేదా గ్రామపంచాయతీ ట్రాక్టర్లు మన కాలనీలోకి వచ్చినప్పుడు తడి చెత్త అంటే పండ్ల వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు పొడి చెత్త అంటే ప్లాస్టిక్ సీసాలు, వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారం వేరువేరుగా వేయాలని కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల కోసం రూపొందించిన డెటాల్ హైజియా (%ణవశీశ్రీ ఎవస్త్రఱవఱు%) యాప్ ను సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకుని దాని ద్వారా కూడా పరిశుభ్రత గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ ,మహిమ రాజు, కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుకేషిని

# కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

కొత్తకోట, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం): కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ బాపు..మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపుజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వశ్వర్ పాల్గొని కొండా లక్ష్మన్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ మాట్లాడుతూ...కొండా లక్ష్మన్ బాపూజీ తెలంగాణ తొలి ఉద్యమ కారునిగా..స్వాతంత్ర్య సమర యోధునిగా అలుపెరుగని పోరాటం చేసి..బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి తిరుగు లేని విజేతగా చరిత్ర సృష్టించి రికార్డు సృష్టించారని చెప్పారు.ప్రాంతమా..పదవి ముఖ్యమా అంటే..ఆయన ప్రాంతానికి మొదటి ప్రాదాన్యత ఇచ్చే వారని..తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి.. 97 యేండ్ల వయస్సులో ప్రత్యేక తెలంగాణ కోసం దేశ రాజధాని ఢిల్లీలో చల్లటి చలిని లెక్క చేయకుండ దీక్ష చేసిన స్ఫూర్తి ప్రధాత కొండా లక్ష్మన్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్,మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ ,కో అప్షన్ సభ్యురాలు సుజాత అద్వాని, శ్రీను,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కబ్జాదారుల నుండి నవజీవన్ నగర్ పార్క్ స్థలాన్ని రక్షించాలి

## సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలో నవజీవన్ నగర్ లో దాదాపు రూ.7 కోట్ల విలువ గల జీహెచ్ఎంసీ పార్కును కాజేసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆరోపించింది. డివిజన్ పరిధిలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని 69వ సర్వేనెంబర్ ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిలో గతంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అధికారులు ఇక్కడ సుమారు 10 వందల మందికి పైగా కుటుంబాలు నివసిస్తూ ఉండడంతో వారికి ఉపయోగపడే విధంగా ఈ పార్కును జీహెచ్ఎంసీ అధికారులు కెటాయించినటు తెలిపారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఈ పార్క్ ను కబ్జాదారుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదే విధంగా ఈ పార్క్ లో మౌలిక సదుపాయాలు మొక్కలు, గార్డెన్ లను పెంచాలని అన్నారు . ప్రభుత్వ భూములను కాపాడుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలానగర్ శాఖ కార్యదర్శి పి. శంకర్, సభ్యులు జి. జగన్, జి. సుగుణ లు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం

## బిజెపి కౌన్సిలర్ పి. నవీన్ రెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం) ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు కొత్తకోట మున్సిపాలిటీ 7 వార్డు కౌన్సిలర్ (బిజెపి) పి. నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలో ప్రజల విజ్ఞప్తి మేరకు రాఘవేంద్ర కాలనీ... శ్రీరామ కాలనీలో కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు బిజెపి పార్టీ నాయకులు ఆర్థిక సహకారంతో వార్డు పరిధిలో జెసిపి తో పిచ్చి మొక్కలను తొలగించారు. శ్రీరామ కాలనీలో... మొన్నటి వర్షాలకు విపరీతంగా చెట్లు పెరగడం వల్ల విష సర్పాలు, చెట్లు పెద్దగా పెరగడం కాలనీవాసులు ఇబ్బందులను తెలుసుకొని శుభ్రం చేయించారు. బిజెపి నాయకులు తమ సమస్యను పరిష్కరించడం పట్ల కాలనీవాసులు ఎంతో.. సంతోషం వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

## 6 గ్యారంటీల అమలే ప్రభుత్వ లక్ష్యం:

## మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్..

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు శుక్రవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలు పదవులు లభించిన వారికి పట్నం సునీత మహేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ కైనా కార్యకర్తలే ప్రధానమని పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. పదవులు వచ్చిన వారు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపథ్యాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలని తద్వారా వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పదవులు రాని వారు సైతం నిరాశకు గురి కావద్దని త్వరలోనే అర్హులైన నేతలకు పదవులు ఇప్పించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పదవుల పొందిన వారికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని ఆ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు క్రింది స్థాయి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే అర్హులైన వారికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. 5 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన హామీలు సైతం ప్రభుత్వం పూర్తి చేయగలదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టత కోసం కృషిచేసి ప్రజలకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్య వికాసం అందుకోవడంలో బాలికలకు బాలురకు సమాన అవకాశాలు ఉండాల్సిందే

కేటిదొడ్డి, సెప్టెంబర్ 27(ప్రభాత ఉదయం) కేటీదొడ్డి ఎంహెచ్ పీఎస్ స్కూల్ లో ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో మండల అధికారులు విద్యా వికాసం అందుకోవడంలోబాలికలు బాలురులకు సమాన అవకాశాలు ఉండాల్సిందే గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కురవ హన్మంతు, ఎంఈఓ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాలలో బాలికలను పదవ తరగతి వరకు చదివించి, ఉన్నత చదువులు వెళ్లకుండా మాన్పిస్తున్నారన్నారు. బాలికలను, అబ్బాయిలతో పాటు సమాన అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. డిటి శివశంకర్ మాట్లాడుతూ బాల బాలికల విద్య కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో 100శాతం హాజరు పెంచే విధంగా కృషి చేయాలన్నారు. సీఆర్పిఎఫ్ మండల్ కన్వీనర్ యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ... మండలంలో బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించి బాల కార్మికులు లేని మండలంగా చేసే విధంగా అందరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ మథర్స్ కమిటీ కన్వీనర్ సావిత ఖ్య అతిథులు గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల ఎంపిడిఓ కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, హెచ్ఎం మురళీధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొండకింది పుష్పారెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొండకింది పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సాదు ప్రతాపరెడ్డి, లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, పుల్లి శివ గౌడ్ , మధుమోహన్, మట్టే ప్రసన్నకుమార్, సత్యపాల్ రెడ్డి, పులి యాదగిరి గౌడ్, రాజు ముదిరాజ్, సూరజ్ తివారి, రాజేందర్, అశోక్, కిట్టు, అస్లాం, అరుణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత ఉదయం) ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ ఇంద్రా నగర్ లో కంఫర్ట్ మినిస్ట్రీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద నివసించే ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.